సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం,14 డిసెంబర్ 2024

బాలికల ఉజ్వల భవిత కొరకు కిశోరి వికాసం

– బాలికా సంఘాలు ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలి

– ఆర్‌జెడి చిన్మయి

ఎటపాక,మేజర్‌న్యూస్ : బాలికల బంగారు భవిష్యత్తుకు కిశోరి వికాస కార్యక్రమం పునాది వేస్తుందని ఉజ్వల, ఆరోగ్యకరమైన సాధికారత దిశగా ఆమె వేసే అడుగులు సమిష్టి కృషితో చేయుతనిద్దామని మహిళా స్త్రీ శిశు సంక్షేమశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ చిన్మయి అన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక ఎంపిడిఓ కార్యాలయంలో సిడిపిఓ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చిన్మయి మాట్లాడుతూ ప్రతీ బాలిక భవిష్యత్‌ను మెరుగుపరచడానికి కిశోరి వికాసం మంచి అవకాశం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం, ఎన్జీవోలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో ఈ కార్యక్రమం పున ప్రారంభం అయిందన్నారు.

11–18 ఏళ్ల బాలికలకు విద్యా,ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వాలంబనను మెరుగుపరచడం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యమని ఆమె అన్నారు. ఇందుకు ప్రతీ గ్రామంలో బాలికల సంఘాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించడంతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ఆమె తెలిపారు. డిజిటల్ భద్రత, సైబర్ క్రైమ్, ఆన్లైన్ వేదికలపై జాగ్రత్తగా ఉండేలా అవగాహన కల్పించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్ సూర్యలక్ష్మి, ఎటపాక సీడీపీఓ విజయ గౌరీ, మారేడుమల్లి సిడిపిఓ ప్రసన్న, సిఐ కన్నపరాజు, ఎస్సై పార్థసారథి, విద్యాశాఖ అధికారి లక్ష్మీ నారాయణ, సూపర్ వైజర్ రాధ, వైద్య సిబ్బంది, వెలుగు సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రైకార్ ద్వారా గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు

– రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్

రంపచోడవరం,మేజర్‌న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన యువతీ యువకులకు ట్రైకార్‌ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ పేర్కొన్నారు.రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో వివిధ శాఖల సెక్టార్ అధికారులతో ట్రైకార్‌చైర్మన్‌బొరగం శ్రీనివాస్‌తో పాటు రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, ట్రైకార్ డైరెక్టర్లు పి.లావణ్య,టి.అనురాధ,కె.కృష్ణారావు సమీక్షసమావేశం నిర్వహించారు.ముందుగారంపచోడవరం ఐటీడీఏ పరిధిలోని7 మండలాల్లో జిసిసి గోడౌన్‌లు, మల్టీ పర్పస్ భవనాలు, హాట్ బజార్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బర్త్ వెయిటింగ్ హాల్స్, సీసీ రోడ్లు, మెటల్ రోడ్లు, వంతెనలు, వ్యవసాయ రైతులకు పవర్ వీడర్లు, స్పేయర్లు, అదేవిధంగాఈప్రాంతంలో ఎంతమంది మహిళలు, పురుషులు, జనాభా వివరాలు మండలాల వారీగా, పీఎం జన్మన్ పథకం గురించి, టిఎస్–ఎస్ నిధులు, సీసీడీపీ నిధులు, భూపతిపాలెం రిజర్వాయర్ సమీపంలోని టూరిజం భవన ఏర్పాటు,మైక్రో ప్రాజెక్ట్ మినీరైస్ మిల్లులు, మారుమూల గ్రామాలలోని పివిటిజీల గ్రామాలకురహదారులు,మారుమూల గ్రామాలకు ఫైబర్ నెట్వర్క్, ఉద్యానవన శాఖ ద్వారా గిరిజన రైతులకు ఏ మొక్కలు సరఫరా చేసింది, పీఎం ఏఏజీవై, ఎన్ఎస్ టీఎఫ్ డిసి గురించి,ఎండియు వాహనాల గురించి,ఏజెన్సీలో వివిధరకాలైన ప్రాసెస్ యూనిట్లు ఎన్ని ఏర్పాటు చేసింది, ఐటీడీఏ ద్వారాసివిల్ కోచింగ్ గురించి, టీచర్ ఉద్యోగాలు పొందే విధంగా డీఎస్సీ కోచింగ్ సెంటర్ గురించి, గత మూడు సంవత్సరాల నుండి ఎంతమంది పదో తరగతి విద్యార్థులు పాస్ అయింది,గోకులంషెడ్లు,తదితరఅభివృద్ధి కార్యక్రమాలపై ఎపిఓ జనరల్ డి.ఎన్.వి.రమణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ట్రైకార్ చైర్మన్‌కి, డైరెక్టర్లకు వివరించడం జరిగింది.ఈ సందర్భంగా ట్రైకర్ చైర్మన్ బొరగంశ్రీనివాసులు మాట్లాడుతూ ఈప్రాంతంలోని చదువుకున్న యువతి యువకులకు ట్రైకర్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఎక్కువమందికి సబ్సిడీపై వాహనాలు మంజూరు చేయుటకు ప్రతిపాదనలు తయారు చేసే సమర్పించాలని ఆయన అన్నారు. మెగా డీఎస్సీకి ఎక్కువమందికి శిక్షణ ఇవ్వాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని చదువుకున్న యువతీ యువకులకు వివిధ రకాలైన శిక్షణను ఏర్పాటు చేయాలని ఆయనఅన్నారు.ఈ ప్రాంతంలోని వివిధ రకాలైన ప్రాసెస్ యూనిట్లు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని తేనె పరిశ్రమల అభివృద్ధి చేసే విధంగా యువతి యువకులకు ప్రోత్సాహం అందించాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని మారుమూల గ్రామాల నుండి డోలీలు ద్వారా పేషెంట్లను ఆస్పత్తులకు తీసుకువచ్చే పద్ధతులు లేకుండా ప్రతి గ్రామానికి రహదారులు, లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా పంపుసెట్లు బోర్లు ఏర్పాటు చేయుటకు కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. సురేగ పథకం ద్వారా సోలార్ విద్యుత్తు సెట్లు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు అదేవిధంగా ఈ సోలార్ కరెంటు ద్వారా గృహాలకు చాలా ఖర్చు తగ్గుతుందని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ అభివృద్ధికి వివిధ రకాలైన అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా ఒక్కొక్క పథకం ద్వారా ఎంత నిధులు వచ్చింది ఎంత ఖర్చు పెట్టింది ఇంకా ఎంత నిధులు ఉన్నది ఆయన ఆరాతీశారు. రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ ఏజెన్సీ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా అభివృద్ధి చేసుకునే బాధ్యత మనందరిపై ఉందని ఆమె అన్నారు. ఏజెన్సీలోని గిరిజన రైతులకు పవర్ టిల్లర్లు, స్పేయర్లు ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. మెగా డీఎస్సీలో ఈ ప్రాంత గిరిజన యువతి యువకులు ఉపాధ్యాయ పోస్టులు పొందేందుకు టాలెంట్ గల ఉపాధ్యాయులతో డీఎస్సీకి శిక్షణ ఇవ్వాలని ఆమె అన్నారు. ఈ ప్రాంత గిరిజన యువతి యువకులకు ట్రైకార్ ద్వారా ఎక్కువ యూనిట్లు మంజూరు చేయాలని అదేవిధంగా ఈ ప్రాంత అభివృద్ధికి ఎక్కువ నిధులు మంజూరు చేయాలని ఆమె అన్నారు. ఐటీడీఏ ద్వారా ఒక్కొక్క అభివృద్ధికి ప్రతి సంవత్సరం ఎంత నిధులు వచ్చుచున్నది అదేవిధంగా ఎంత ఖర్చు పెట్టుచున్నది నివేదికలు సమర్పించాలని ఆమె అన్నారు. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహా చాలా మాట్లాడుతూ ఏజెన్సీలోని టీచరు ఉద్యోగాలు పొందే విధంగా ఐటీడీఏ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని అభివృద్ధి యాక్షన్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి పనులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఐటీడీఏ కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని ఏడు మండలాల్లో వివిధ రకాలైన సమస్యలు నిబంధనల ప్రకారం పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులుసకాలంలో పూర్తి చేసేవిధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ట్రైకార్ డైరెక్టర్లు పి.లావణ్య, టి.అనురాధ, కె.కృష్ణారావు మాట్లాడుతూ మారేడుమిల్లి మండలంలోని రబ్బర్ ప్లాంటేషన్ పరిశీలించడం జరిగిందని గిరిజన రైతులకు స్మోక్ రూమ్ ఏర్పాటు చేయాలని,రబ్బర్ ప్రాసెస్ రోలర్లు ఏర్పాటు చేయాలని, జాఫర్ పంటలు అభివృద్ధి చేయాలని, ఎల్లాపురం గ్రామంలో పాఠశాలకు పక్కా భవనం ఏర్పాటు చేయాలని రైతులు మా దృష్టికి తీసుకురావడం జరిగిందని అదేవిధంగా రైతులకు కావలసిన పరికరాలు ఏర్పాటు చేయాలని చైర్మన్‌కి, శాసన సభ్యులకి, ప్రాజెక్ట్ అధికారికి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా చైర్మన్ వెంట మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, వంతల రాజేశ్వరి పాల్గొన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్ రాజ్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి, ఫస్ట్ సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ.శ్రీనివాసరావు, రవికుమార్, జిసిసి డివిజనల్ మేనేజర్ జి.పార్వతీశ్వరరావు, ఎడియం & హెచ్ఓ జి.శిరీష, పీహెచ్ఓ చిట్టిబాబు, ఉపాధి హామీ పథకం ఏపీడి జి.శ్రీనివాసరావు, పిఎఓ యల్.రాంబాబు,ఏడిఏ, సిహెచ్‌కెవి చౌదరి, డిఇలు చైతన్య, మల్లికార్జునరావు, పి.వెంకటరమణ, సిడిపిఓ సంధ్యా రాణి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీడీవోలు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంలను పారామెడికల్ ప్రజారోగ్య విధులకు పరిమితం చేయాలి

– ఏ.ఎం.&హెచ్.ఈ.ఏ

ఎటపాక, మేజర్‌న్యూస్ : ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, సహాయ కార్యదర్శి గుజ్జా సీతమ్మ నేతృత్వంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఇఓఆర్‌డికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గుజ్జా సీతమ్మ మాట్లాడుతూ సచివాలయం ఏఎన్ఎంలు పూర్తిస్థాయిలో పారామెడికల్ విధులు నిర్వహించాల్సిందిగా, సెప్టెంబర్ నెలలోనే జిఓ 124ని విడుదల చేయడం జరిగింది.అలానే 124 జీవోని అమలు చేయాల్సిందిగా ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ అక్టోబర్ నెలలోనే మెమో 312 ద్వారా జిల్లా కలెక్టర్లకు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో పాటు పంచాయితీ రాజ్ శాఖధికారులకు ఆదేశించడం జరిగింది. కానీ ఇప్పటికీ ఆదేశాలను బేఖాతరు చేస్తూ, సచివాలయం ఏఎన్ఎంలు పూర్తిగా పారామెడికల్ విధులు నిర్వహించకుండా, సచివాలయం పనులు పురమయిస్తూ ప్రజారోగ్య కార్యక్రమాల విధులకు ఆటంకం కలిగిస్తున్నారనీ, కాబట్టి ఎంపీడీవోకి వినతిపత్రం ద్వారా సచివాలయం ఏఎన్ఎంలు పిహెచ్‌సి వైద్యాధికారి కంట్రోల్‌లో పూర్తిగా ప్రజారోగ్య, పారామెడికల్ కార్యకమల విధులు నిర్వర్తించుకునేలా ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు పాటించాల్సిందిగా స్పష్టం చేస్తున్నామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సలహా దారులు మడివి నెహ్రూ, సిహెచ్ఓ సౌందర్య, ఏఎన్ఎంలు అన్నపూర్ణ, శ్రీదేవి, పార్వతి, లక్ష్మి, జయ, సంధ్య, రమణి, తిరుపతమ్మ, సమ్మక్క, హెల్త్ అసిస్టెంట్‌లు గంగరాజు, భాస్కర్, శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు రమణ, అనిత తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ అడ్డాల సేవలు స్ఫూర్తిదాయకం

కాకినాడ,మేజర్‌న్యూస్ : గత 26 ఏళ్లుగా గ్రామాలు, పాఠశాలల్లో ఉచిత వైద్య శిబిరాలు, అవగాహన సమావేశాలు నిర్వహిస్తూ పేద, మధ్యతరగతివర్గాలకు సేవ చేస్తున్న డాక్టర్ అడ్డాల సత్యనారాయణ ఎందరికో స్ఫూర్తిదాయకమని రమణయ్యపేట మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో సత్య దంత వైద్యశాల 26వ వార్షికోత్సవం పురస్కరించుకుని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ ను అడబాల ప్రభృతులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ స్వచ్ఛంద సంస్థ ఉచిత వైద్య శిబిరం నిర్వహించినా తాను ఉన్నానంటూ ముందుకు వచ్చి ప్రోత్సహించే గొప్ప వ్యక్తి డాక్టర్ అడ్డాల అని అన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సామాజిక కార్యకర్తగా, వైద్యునిగా పేదలకు సేవ చేస్తున్న డాక్టర్ అడ్డాల ఆదర్శనీయుడని అన్నారు. డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ దంత వైద్యం ఖరీదుతో కూడుకున్నదని అయినా తాను సామాన్యులకు అందుబాటు ధరలో వైద్య సేవలు అందిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉంగరాల వెంకటేశ్వరరావు, డాక్టర్ శిరీష, ఎస్.శ్రీనగేష్, చింతపల్లి సుబ్బారావు, రాజా, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్కో సేవలను రైతులు, మహిళలు సద్వినియోగించుకోవాలి

కాకినాడ రూరల్, మేజర్‌న్యూస్ : గ్రామాల్లో రైతులు, మహిళల ఆర్థికాభివృదే లక్ష్యంగా పని చేసేందుకు ముందుకు వచ్చిన ఇఫ్కో సేవలను రైతులు మహిళలు సద్వినియోగించుకోవాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వేంకటేశ్వరరావు (నానాజీ) పేర్కొన్నారు. కాకినాడ గొడారిగుంట దుర్గాదేవి ఆలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఇఫ్కో కాకినాడ జిల్లా కార్యాలయం ప్రారంబోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ఇఫ్కో ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.శ్రీనివాసరావు అద్యక్షత వహించగా కాకినాడరూరల్ ఎమ్మెల్యే పంతం వేంకటేశ్వరరావు నానాజీ ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. పి.డి. శ్రీనివాసరావు సిబ్బంది పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా వేదపండితులు పి.డి. శ్రీనివాసరావు సిబ్బందికి వేదాశీర్వచన చేసారు. అనంతరం జరిగిన సమావేశంలో పి.డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇఫ్కో సంస్థ అందిస్తున్న ప్రోత్సాహకాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏబై ఆరు వేల మహిళ బృందాలకు స్వయం ఉపాధి కల్పించామన్నారు. మహిళల స్వయ ఆర్థిక అభివృద్ధికి ఆర్థికంగా సహకరిస్తు వారి జీవనోపాధికి ఉపయోగపడే వివిధ రకాల వస్తు ఉత్పత్తి శిక్షణ పరిశ్రమ స్థాపనకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. మండల కో–ఆర్డినేటర్లు ఇఫ్కో రైతులకు మహిళలకు అందిస్తున్న సేవలను వివరించి ఇఫ్కో సేవలను వినియోగించుకునే విధంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో డైరెక్టర్ నారాయణ, శెట్టి సాయి కుమార్, క్యూర్ ప్లస్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ శెట్టి విజయ్ కుమార్, కాకినాడ డి.పి.యం. శ్వేత దీపిక, డి.వి.యంలు ప్రసాద్, చంద్రశేఖర్, రమ్య, శర్మ, విశాఖపట్నం డిపిఎం స్వామి, అనకాపల్లి డిపిఎం వెంకట్ లోవ, సునీత, దీప, కార్యాలయ సిబ్బంది, ఇఫ్కో సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

– బీచ్ పార్కును సందర్శించిన కమిషనర్

కాకినాడ,మేజర్‌న్యూస్ : బీచ్ పార్కులో జరుగుతోన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్, కౌడా వైస్ చైర్‌పర్సన్ భావన ఐఏఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకినాడ సాగర తీరాన ఉన్న బీచ్ పార్కును కమిషనర్, కౌడా అధికారులతో కలిసి పరిశీలించారు. బీచ్ పార్కును సందర్శకులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. రోడ్డు, డివైడర్ మధ్య గ్రీనరీ, ఆర్చ్ వంటి పనులను సకాలంలో పూర్తిచేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈనెల 20వ తేదీన బీచ్ పార్కులో ఉత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో ఈ పనులన్నీ పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట కౌడా సెక్రటరీ కాళీబాబు, ఇంజినీరింగ్ శాఖ అధికారులు ఉన్నారు.

నేడే జాతీయ లోక్ అదాలత్

– ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో జాతీయ లోక్ అదాలత్
– రెండవ శనివారం ఉదయం 10 గంటల నుంచి
– జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

కాకినాడ, మేజర్ న్యూస్ : జాతీయ న్యాయసేవాధికార సంస్థ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో అన్ని కోర్టుల యందు ది. 14.12.2024 న (రెండవ శనివారం) జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడునని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గంధం సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాజమహేంద్రవరం, అమలాపురం, కాకినాడ, పెద్దాపురం, పిఠాపురం, రామచంద్రపురం, రాజోలు, ఆలమూరు, తుని, ముమ్మిడివరం, కొత్తపేట, ప్రత్తిపాడు, అనపర్తి, రంపచోడవరం, అడ్డతీగల కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు, కోర్టులలో పెండింగ్‌లో ఉన్న సివిల్ తగాదాలు, యాక్సిడెంట్ కేసులు, బ్యాంకు కేసులు, రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు మరియు ప్రీ–లిటిగేషన్ కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరింపబడునని పేర్కొన్నారు. కావున కక్షిదారులందరు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకుని జిల్లా వ్యాప్తంగా జరుగు జాతీయ లోక్ అదాలత్ నకు ది. 14.12.2024 న (శనివారం) ఉదయం 10 గంటల నుండి తమ యొక్క కేసులను ఆయా కోర్టుల నందు పరిష్కరించు కోవలసినదిగా ఆ ప్రకటనలో తెలియజేయడమైనది.

ఎర్రకాలువ ఆధునీకీకరణకు చర్యలు చేపట్టాలి

– కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ పురందేశ్వరి విజ్ఞప్తి

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : ఎర్రకాల్వ రిజర్వాయర్ ప్రాజెక్ట్ ఎత్తిపోతలను పటిష్టపరిచి, డ్రైనేజీని మెరుగుపరిచి, రిజర్వాయర్ సామర్థ్యాన్ని పెంచడం ద్వారా ప్రాజెక్టును ఆధునీకరించాలని, తద్వారా వరదలను నిరోధించాలని కేంద్ర ప్రభుత్వానికి రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి శుక్రవారం ఒక విజ్ఞప్తి చేసారు. ఈమేరకు 377 రూల్ ప్రకారం లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు ఇచ్చి, రికార్డు చేయించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలానికి చెందిన కొంగువారిగూడెం గ్రామంలో శ్రీ కరాటం కృష్ణమూర్తి ఎర్రకాలువగా పిలిచే ఈ ప్రాజెక్ట్ 1976లో ప్రారంభమైనప్పటి నుంచి కీలకమైన జల వనరుగా ఉంటూ, 24,700 ఎకరాల భూమి సాగుకి దోహదపడుతోందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్, 185 కిలోమీటర్లు విస్తరించి ఉప్పుటేరులో కలిసే ఎర్రకాల్వ పై నిర్మించగా, ఇందులో 2.73 కిలోమీటర్ల పొడవైన ఎర్త్ డ్యామ్, స్పిల్వే రెగ్యులేటర్, కాలువల నెట్‌వర్క్‌తో కూడిన వ్యవస్థగాఉంటూ,ఈ ప్రాంత వ్యవసాయం సమర్థవంతంగా సాగడానికి కీలకపాత్ర పోషిస్తోందని ఆమె వివరించారు. అయితే 2018లో వచ్చిన తుపాను వంటి ప్రకృతి వైపరీత్యాలు ఈ ప్రాజెక్ట్ మౌలికసదుపాయాల్లో ఉన్న లోపాలను వెలుగులోకి తెచ్చాయని, వరదనీరు రిజర్వాయర్ సామర్థ్యాన్ని మించి చేరి, రైతుల జీవనోపాధి, వ్యవసాయ భూములను, నిర్మాణాలను నాశనం చేసిందని, ఈ సమస్య లను పరిష్కరించడానికి చేపట్టిన చర్యలు ఇప్పటికీ పూర్తికాలేదని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు. అందువల్ల, కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌ను ఆధునీకరించి, వరదల నుంచి రక్షించేలా మార్పులు చేయాలని, తద్వారా గట్టు బలపరిచే పనులు, డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధి, రిజర్వాయర్ సామర్థ్యాన్ని పెంచే చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. ప్రజల జీవనోపాధిని రక్షించడానికి, వ్యవసాయానికి స్థిరత్వం క్లెపించడం ద్వారా ఈ ప్రాంతంలో ఆర్థిక స్థిరత్వానికి ఇది చాలా అవసరమని ఆమె వివరించారు. ఇటీవల వరదల వలన కలిగిన ఇబ్బందులను ఎంపీ పురందేశ్వరి ప్రత్యక్షంగా పరిశీలించిన నేపథ్యంలో కేంద్రానికి ఆమేరకు నివేదించారు.

ఏలేరు నీటిని విడుదల చేసి పిఠాపురం రైతులను ఆదుకోండి

– పిఠాపురం నియోజవర్గ వైయస్సార్ సిపి ఇంచార్జ్ వంగా గీత విశ్వనాథ్

పిఠాపురం, మేజర్ న్యూస్ : ఏలేరు నీటిని విడుదల చేసి ఏలేరు చివరి ఆయకట్టు పిఠాపురం రైతులను ఆదుకోవాలని పిఠాపురం నియోజవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వంగా గీతా విశ్వనాథ్ కాకినాడ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ మేరకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. పిఠాపురం నియోజకవర్గ ఏలేరు ప్రాజెక్ట్ ద్వారా పంటను పండించే రైతులు ఇచ్చిన సమాచారం ప్రకారం ఏలేరు ప్రాజెక్ట్ ప్రధాన కాలువలో అనగా... జగ్గంపేట మండలం తిరుమాలి గ్రామం వద్ద కాలువ గర్భంలో అడ్డంగా రోడ్డు నిర్మాణం జరుగుతుందని, దానివలన ఏలేరు ఆయికట్టుకి నీరు అందక దిగువ ఏరియా ఆయకట్టు రైతులు అందరికీ వ్యవసాయమునకు పంట నష్టం కలుగుతుందని తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. ఏలేరు కాలువ గర్భంలో ఈ విధంగా కట్టడ నిర్మాణాలు ఎక్కడబడితే అక్కడ జరిగితే దిగువ ఏరియా గ్రామాల రైతులందరూ తీవ్ర నష్టానికి గురి అవుతారని, సుమారు రెండు నెలల నుండి జగ్గంపేట మండలం కృష్ణవరం గ్రామం వద్ద ఏలేరు ప్రధాన కాలువలో ఇసుక ట్రెజింగ్ చేయుచున్నారని, దీనివల్ల ఏలేరు కాలువ నీరు సహజ ప్రవాహము కోల్పోయి ఆయకట్టు రైతులందరూ తీవ్రంగా నష్టపోతారని తెలియజేశారు. కిర్లంపూడి మండలం గోనేడ & పాలెం గ్రామం వద్ద మిషన్ల తో నిర్మిస్తున్న వాలంక వల్ల దిగువ ఏరియా రైతులందరికీ నీటి ఎద్దటి ఏర్పడి రైతాంగానికి పంట నష్టం ఏర్పడుతుందని ఏలేరు ఆయికట్టు నీటి విడుదల పంపిణీ కోసం వ్రాయబడిన కంచి రామన్న పంతులు డైరీ ప్రకారం ఆయకట్టు చివరి ఏరియా అయిన పిఠాపురం నియోజకవర్గంలోని గ్రామాలకు వ్యవసాయమునకు సక్రమంగా నీరు అందించే విధంగా చూడాలని రైతు సోదరులు కోరుచున్నారన్నారు. ఏలేరు ఆయకట్టు రైతాంగానికి రెండో పంట మొదలు పెట్టడం కోసం డిసెంబర్ 5వ తేదీన నీరు విడుదల చేయవలసి ఉండగా 13 డిసెంబర్ 2024 తేదీ వరకు కూడా నీరు విడుదల చేసి ఉండలేదని, రెండో పంట ఏర్పాటులో ఆలస్యం జరుగుతున్నందున తక్షణం నీరు విడుదల చేయాలని ఏలేరు ఆయకట్టు రైతులు కోరుచున్నారని పేర్కొన్నారు. పై సమస్యలపై కావున జిల్లా కలెక్టర్ వారు సంబంధిత నీటి పారుదల అధికారులకు తక్షణ ఆదేశాలు ఇచ్చి దిగువ ఏరియా రైతాంగాన్ని ఆదుకోవలసినదిగా రైతులు తరఫున కోరుచున్నామన్నారు.

జర్నలిస్టులపై దాడులు అనైతికం- ఎపిఎంఎఫ్ ఖండన

కాకినాడ, మేజర్ న్యూస్ : కడప జిల్లా వేముల వద్ద సాగునీటి సంఘాల ఎన్నికలలో విధి నిర్వహణలో ఉన్న మీడియా ప్రతినిధులపై అధికార పార్టీకి చెందిన కార్యకర్తలు దాడి చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వీధి సాయినాథ్, కాకినాడ జిల్లా అధ్యక్షులు వలవల దుర్గారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డిపల్లి రాజేష్, మహిళా కార్యదర్శి పెద్దిరెడ్డి నందిని తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులపై దాడి చేసిన వారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు రాజకీయ పార్టీలను ఆపాదించడం తగదని, ఆయా యాజమాన్యాలపై ఉన్న వ్యక్తిగత, రాజకీయ కక్షలను జర్నలిస్టులపై చూపడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఇటీవల జర్నలిస్టులపై దాడులు అధికమవుతున్నాయని, ఇలాంటి దాడుల్ని ప్రజాస్వామ్యవాదులంతా ముక్తకంఠంతో ఖండించాలన్నారు. నిందితులెంతటివారైనా కేసులు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.

బీసీ, బడుగు, బలహీన వర్గాలకు అండగా పోరాడండి

కాకినాడ, మేజర్ న్యూస్ : తాడేపల్లిలో వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయంలో వై.యస్.జగన్మోహన్ రెడ్డిని కాకినాడ స్మార్ట్ సిటీ మాజీ చైర్మన్ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రీజనల్ కోఆర్డినేటర్ అల్లి రాజబాబు యాదవ్ మర్యాదగాపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికలలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, బడుగు, బలహీనవర్గాల వారికి సూపర్ సిక్స్ పేరుతో కూటమి ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి, ఏ ఒక్కటి అమలు చేయకుండా చేసిన మోసాలను ప్రజలకు తెలియపరుస్తూ, వారికి అండగా నిలిచి పోరాడాలని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు ఈనెల 13, 27 జనవరి మూడో తారీఖున తలపెట్టిన రైతు, విద్యుత్తు చార్జీల పెంపు, మరియు విద్యార్థులకు కట్టవలసిన ఫీజు బకాయిలు మరియు అమ్మఒడి, విద్యాదేవన, వసతి దేవన మొదలగు అనేక కూటమి ప్రభుత్వం మోసాలపై పోరాడాలని ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచించారు.

కృపా గాస్పెల్ చర్చ్ ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు, బైబిల్ పంపిణీ

ఎటపాక,మేజర్న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్ మండలాలు పరిధిలో గల చుక్కలపాడు, సంగెంపాడు, సిమిలీవాగు, దొరగట్టు, చెరువుబండిరేవు, లక్ష్మీపురం, గద్దమడుగు, కొత్తపల్లి, మట్టిగూడెం గ్రామాల్లో పేదలకు కృపా గాస్పెల్ చర్చి పాస్టర్ ఉయిక పిటర్ సింగయ్య శుక్రవారం దుస్తులు, బైబిల్ పంపిణీ చేశారు. ఎటపాక మండలంలోని పాస్టర్స్ పేదలను గుర్తించి ప్రతి గ్రామాల్లో వారికి తోచిన సహాయం అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ పాస్టర్ జలకం భీమయ్య, పాస్టర్ జాన్ పాల్, పాస్టర్ కాక బాబు, పాస్టర్ సున్నం సువర్ణ రాజు, పాస్టర్ జాన్, పాస్టర్ యాకోబు, తణుకు సువార్త టీం తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన "జనరేటివ్ ఏఐ ఫర్ డేటా అనలిటిక్స్" అంశంపై వర్క్‌షాప్

కాకినాడ,మేజర్న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ (సిఎస్ఈ) విభాగం మరియు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్ & మీడియం ఎంటర్‌ప్రైజస్ (ఎన్ఐ-ఎంఎస్ఎంఈ) సంయుక్త ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వంలోని ఇఎస్‌డిపి స్కీమ్ ఆఫ్ మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎంఇ ద్వారా సెనేట్ హాలు నందు ఈనెల 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు "జనరేటివ్ ఏఐ ఫర్ డేటా అనలిటిక్స్" అనే అంశంపై వారం రోజుల పాటు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ విద్యార్థులకు అడ్వాన్స్‌డ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ శుక్రవారం సాయంత్రంతో ముగిసింది. శుక్రవారం సాయంత్రం నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి రెక్టార్ ప్రొ.కెవి.రమణ గారు ముఖ్యఅతిథిగా విచ్చేయగా గౌరవ అతిథులుగా ఐక్యూఏసి ఇన్‌ఛార్జి డైరెక్టర్ ప్రొ.ఎంహెచ్ఎం.కృష్ణప్రసాద్, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.జివిఎస్ఆర్.దీక్షితులు, యుసిఇకె సిఎస్ఈ విభాగాధిపతి & వర్క్‌షాప్ కన్వీనర్ ప్రొ.ఎన్.రామకృష్ణయ్య, ఎంఎస్ఎంఈ ప్రతినిధి వి.స్వప్న వేదికనలంకరించగా సిఎస్ఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు డా.ఎన్ఎస్ఎస్ఎస్ఎన్.ఉషాదేవి, డా.ఎస్.సురేఖలు కో-ఆర్డినేటర్‌లుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా రెక్టార్ ప్రొ. కె.వి.రమణ మాట్లాడుతూ ఐదు రోజులపాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై వర్క్‌షాప్‌ను నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. విద్యార్థి దశ నుండి వ్యవస్థాపకులుగా మారిన తర్వాత ఎందరికో మనం ఉద్యోగావకాశాలు కల్పించవచ్చునన్నారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అన్ని రంగాలలోను కీలకపాత్ర పోషిస్తుందన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వంలోని మినిస్ట్రీ ఆఫ్

ఎలక్ట్రానిక్స్ వారు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)కు సంబంధించి 5 సంవత్సరాల ప్రోగ్రామ్‌ను ప్రవేశపెడుతుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జెఎన్‌టియుకె మరియు ఆంధ్రా యూనివర్శిటీలకు మాత్రమే ఈ ప్రోగ్రామ్‌ను ప్రారంభించేందుకు అవకాశం లభించిందన్నారు. ఈ ప్రోగ్రామ్ ద్వారా ఏఐ ఆధారిత నూతన ఆవిష్కరణలు చేపట్టడంతో పాటు వ్యవస్థాపకులుగాతయారుకావచ్చునన్నారు.ప్రొ. ఎం.హెచ్.ఎం. కృష్ణప్రసాద్ మాట్లాడుతూ జెఎన్‌టియుకెలో మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఇప్పటివరకు 10 ప్రోగ్రామ్‌లను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత ప్రోగ్రామ్‌లుగా రూపొందించడం జరిగిందన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు ఏఐ విభాగంలో తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని సూచించారు. ప్రొ. జి.వి.ఎస్.ఆర్. దీక్షితులు మాట్లాడుతూ సాంకేతికతను అందిపుచ్చుకోవడంతో సిఎస్ఈ విభాగం ముందు ఉంటుందన్నారు. అభివృద్ధి చెందుతున్న రంగాలలో ఏఐతో పాటు డేటా అనలిటిక్స్, స్టాటిస్టిక్స్, డేటా సైన్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ప్రొ. ఎన్.రామకృష్ణయ్య మాట్లాడుతూ ఇటువంటి వర్క్‌షాప్‌లను నిర్వహించడం వలన విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) పట్ల పూర్తి అవగాహన ఏర్పడుతుందన్నారు. ఎంఎస్ఎంఈ ప్రతినిధి వి.స్వప్న మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో చాలా అప్లికేషన్‌లు ఉంటాయని, వాటిపై పూర్తి పట్టు సాధిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను ఉపయోగిస్తూ పరిశోధనలలో మెరుగైన ఫలితాలు సాధించాలంటే డేటా అనేది చాలా ముఖ్యమన్నారు.అనంతరం వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులకు, రీసోర్స్‌పర్సన్‌లకు అతిథులకు సర్టిఫికెట్‌లను ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో రీసోర్స్‌పర్సన్‌లు, అధ్యాపకులు, జెఎన్‌టియుకె మరియు అనుబంధకళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తాం

- తాహసిల్దార్ సత్యనారాయణ

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రెవెన్యూ సదస్సులో అర్జీలు పెట్టుకున్న అన్ని రకాలభూ సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని తహసిల్దార్ అల్లు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం గడువోకుర్తి పంచాయతీ దోనెలపాలెం,గొబ్బిలమడుగు గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులు తహసిల్దార్ ఆధ్వరంలో జరిగాయి. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూనిబంధనలకు అనుగుణంగా ఉన్న భూ సమస్యలు వేగవంతంగా పరిష్కరిస్తామని ఏమైనా సమస్యలు ఉంటే రెవిన్యూ సదస్సులో తెలియజేయాలన్నారు. వారసత్వ భూపట్టాలు ఇవ్వాలని, రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని ఆయా గ్రామస్తులు దరఖాస్తులు చేసుకున్నారు. అలానేవాతంగి,పెద రెల్లంగి పాడు గ్రామాల్లో డిప్యూటీ తాసిల్దార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ చెల్లయమ్మ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు జరిగాయి. రెండు గ్రాముల్లో ప్రజలు నుండి 15 అర్జీలు వచ్చాయని 11 మ్యుటేషన్ చేయాలని,ఎఫ్ లైన్ మూడు, అడంగులు డిజిటల్ సిగ్నేచర్ నిమిత్తం ఒకఅర్జీ వచ్చినట్లు మండలరెవిన్యూ ఇన్స్పెక్టర్ చెల్లయమ్మ తెలిపారు. గ్రామ సర్పంచ్లుసవిరాల చంద్రుడు, భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, అధ్యక్షతనం జరిగిన ఈ కార్యక్రమాలలో ఎంపీటీసీ గొల్లపూడి పెద్దిరాజు, జూర్రా జాన్ బాబు,విఆర్వో సరస్వతి, రామిరెడ్డి, సర్వేయరు, ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు రైతులు ఉన్నారు.

డాక్టర్ విజయశేఖర్‌కు డిసిఎస్‌గా పదొన్నతి

- అభినందించిన ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం ప్రభుత్వాసుపత్రిలో గత రెండు సంవత్సరాలుగా పిల్లల వైద్య నిపుణులుగా విధులు నిర్వహిస్తున్న డా.బి.విజయశేఖర్‌కు డి.సి.ఎస్.గా (రోమ్ డిసిఎస్‌గా రంగరాయ మెడికల్ కాలేజ్) వెళ్ళడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ సతీష్ చంద్రారెడ్డి అధ్యక్షతన డా.విజయ శేఖర్‌కు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డా.సతీష్ చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషెంట్‌లకు ఎంతో ఓపికతో వైద్య సేవలు అందించే గొప్ప మనసు గల వ్యక్తి డా.విజయశేఖర్ అని కొనియాడారు. డా.ఎల్.అనూషరాయ్, డా.ఉమ మహేశ్వరి, డా.శ్రీవిద్య, డా.జగదంబ, డా.మానస, డా.శ్రీసత్య, ఆసుపత్రి హెడ్ నర్స్ రమాదేవి, ఫార్మసిస్ట్ కమలకుమారి, తదితరులు మాట్లాడారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో డా.విజయశేఖర్‌ను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కడియం శ్రీను, ఐసిటిసి కౌన్సిలర్ బి.శ్రీనివాసరావు, ఎల్‌టి వల్లి, పద్మజ, రాజా, రామ్‌ప్రసాద్, చలపతి, నరేంద్ర, కిశోర్, జగపతి, పలువురు నాయకులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేడే జాతీయ లోక్ అదాలత్

- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో 14.12.2024 జాతీయ లోక్ అదాలత్

- రెండవ శనివారం ఉదయం 10 గంటల నుంచి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జాతీయ న్యాయసేవాధికార సంస్థ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో అన్ని కోర్టుల యందు ది. 14.12.2024న (రెండవ శనివారం) జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుననీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీమతి గంధం సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

-జాతీయ లోక్ అదాలత్ నిర్వహించే కోర్టులు:

1.రాజమహేంద్రవరం 2.అమలాపురం 3.కాకినాడ 4.పెద్దాపురం 5.పిఠాపురం 6.రామచంద్రపురం 7.రాజోలు 8.ఆలమూరు 9. తుని 10.ముమ్మిడివరం 11.కొత్తపేట 12.ప్రత్తిపాడు 13. అనపర్తి 14. రంపచోడవరం 15. అడ్డతీగల ఈ జాతీయ లోక్ అదాలత్ నందు, కోర్టులలో పెండింగ్‌లో ఉన్న సివిల్ తగాదాలు, యాక్సిడెంట్ కేసులు, బ్యాంకు కేసులు రాజీపడ్డదగ్గ క్రిమినల్ కేసులు మరియు ప్రీ-లిటిగేషన్ కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరింపబడునని పేర్కొన్నారు. కావున కక్షిదారులందరు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకుని జిల్లా వ్యాప్తంగా జరుగు జాతీయ లోక్ అదాలత్ నకు ది. 14.12.2024 న (శనివారం) ఉదయం 10 గంటల నుండి తమ యొక్క కేసులను ఆయా కోర్టుల నందు పరిష్కరించు కోవలసినదిగా ఆ ప్రకటనలో తెలియ జేయడమైనది.

డిసెంబర్ 16వ తేదిన రాజమహేంద్రవరం మోడల్ కెరీర్ సెంటర్ వద్ద జాబ్ మేళా

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు జిల్లా ఉపాధి సంస్థ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రాజమండ్రి అర్బన్ నియోజకవర్గంలోని మోడల్ కెరీర్ సెంటర్ ప్రాంగణంలో ఈ నెల 16వ తేదీన " జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి సంస్థ అధికారి హరీష్ చంద్ర ప్రసాద్ మరియు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పేరుమాళ్ రావు సంయుక్తంగా శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో మూడు ప్రముఖ కంపనీలు హాజరుకానున్నాయని ఆయన తెలిపారు. ఈ కంపెనీల నందు వివిధ ఉద్యోగాలలో పనిచేయడానికి ఐ టి ఐ, డిప్లొమా, బి టెక్, యంబిఎ పూర్తి చేసిన 19 నుంచి 35 సంవత్సరాలలోపు వయస్సు గల వారు అర్హులని ఆయన వివరించారు. ఆ రోజున నిర్వహించే " జాబ్ మేళా" కు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా వెబ్‌సైట్ నందు తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి సదరు " జాబ్ మేళా" కు రెజ్యూమెలతో పాటు ఆధార్, ఇతర సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో, సిద్ధపడి ఈనెల 16వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్, రాజమహేంద్రవరం వద్దకు రావాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పేరుమాళ్, జిల్లా ఉపాధి సంస్థ అధికారి హరీష్ చంద్ర ప్రసాద్ అ ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు "9988853335,8712655686, 879011 8349, 8790117279." ఫోన్ నంబర్లను ఉదయం 10 గం. నుంచి సాయంత్రం 5 గం.లోపు సంప్రదించాలని సూచించారు.

పన్నుల వసూలులో నిర్లక్ష్యం వద్దు

- బకాయిదారులకు నోటీసులు ఇవ్వండి

- నగరపాలక సంస్థ కమిషనర్ భావన

కాకినాడ, మేజర్ న్యూస్ : ఆర్థిక సంఘం నిధులు మంజూరు పొందుటకు మరియు నగర అభివృద్ధికి దోహదపడే పన్నుల వసూలు విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వద్దని, పన్ను బకాయిదారులకు వెంటనే నోటీసులు ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ భావన రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. ఆస్తి, నీటి పన్నుల బకాయిలు, నగరపాలక సంస్థ షాపింగ్ కాంప్లెక్సులోని దుకాణాల అద్దె బకాయిల విషయమై కమిషనర్ భావన ఐఏఎస్ శుక్రవారం రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. పన్ను వసూలు విషయము పై రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, వార్డు అడ్మిన్ కార్యదర్శులు కార్యాచరణ రూపొందించుకొని పెండిం గ్‌లో ఉన్న ఆస్తి పన్ను బకాయిలు రూ.20 కోట్లపై ప్రత్యేక దృష్టిసారిం చాలన్నారు. బకాయిదారులకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే పన్నులు తక్కువ వస్తున్నవాటిని రివైజ్ చేయాలని సూచించారు. రూ.15 కోట్ల మేర ఉన్న నీటి పన్ను బకాయిలను కూడా వసూలు చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులు, సిబ్బందిపై ఉందన్నారు. నగరపాలక సంస్థకు చెందిన షాపింగ్ కాంప్లెక్సుల్లోని దుకాణాలకు అద్దె చెల్లించకుండా బకాయిపడ్డ వారికి నోటీసులు ఇవ్వడంతో పాటు, ఆ షాపులను సీజ్ చేయాలని ఆదేశించారు. పన్నుల వసూలులో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించవద్దని, ప్రతి వారం ఈ విషయంపై సమీక్షిస్తానని, పురోగతి కనిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ కె.టి.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, రెవెన్యూ అధికారులు, కోట శిరీష్ కుమార్, నిర్మలా కుమారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

షాడో ఎవరో రంపచోడవరం నియోజకవర్గ ప్రజలకు తెలుసు

- చింతూరు తెలుగుదేశం మండల అధ్యక్షుడు ఇల్లా చెన్నారెడ్డి

చింతూరు, మేజర్ న్యూస్ : గత 10 సంవత్సరాలూ గా రంపచోడవరం నియోజకవర్గంలో షాడో పరిపాలన చేసింది ఎవరో? అక్రమ కలెక్షన్లు చేసిందో ఎవరో? హత్య రాజకీయాలు చేసేది ఎవరో? రంపచోడవరం నియోజవర్గ ప్రజలకు బాగా తెలుసని, ఏనాడూ నియోజవర్గ సమస్యలు పరిష్కారాల కోసం వారు అధికారంలో ఉన్నప్పుడు శాసన సభ లో మాట్లాడిన దాఖలు లేని మాజీ ఎమ్మెల్యే, కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి కొరకు అహర్నిశలు పని చేస్తూ... కృషి చేస్తున్న ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, విజయభాస్కర్ లనీ, అటువంటి వారిని విమర్శ చేయడం దొంగే దొంగ అన్నట్టు ఉందని. మా కూటమి ఎమ్మెల్యే వెనుక ఎవరు షాడోలు లేరని, గత ప్రభుత్వంలో షాడోల పరిపాలన సాగించినవారు అదే భ్రమలో ఉండి షాడో పరిపాలన సాగుతుంది అని విమర్శ చేయడం వారికే చెల్లుబాటు అవుతుంది అని చింతూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. ఆదివాసీ బిడ్డ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, విజయభాస్కర్ భారతీయ సాంప్రదాయం ప్రకారం భార్య భర్తతో ఉండటం అనాదిగా వస్తున్న ఆచారం, విమర్శలతో అభివృద్ధిని అడ్డుకోవాలి అని చూస్తే నియోజకవర్గ ప్రజలు గుణపాఠం చెపుతారన్నారు. షాడో పరిపాలన, హత్య రాజకీయాలు, అధికారులను ఇళ్లకు పిలుపించుకొని బెదిరింపులకు దిగడంకు కాలం చెల్లిందని, గతం కంటే భిన్నంగా పరిపాలన సాగుతుంది అని అన్నారు. మీ షాడో పరిపాలన, అక్రమ కలక్షన్, హత్య రాజకీయాల పరిపాలనకు ప్రజలు చరమగీతం పాడింది అభివృద్ధి కొరకే.. తాటాకు చప్పుళ్లకు, బెదిరింపులకు మీ షాడోలు బెదిరిపోవాలి తప్ప నిఖార్సయిన ఆదివాసీ బిడ్డ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, విజయభాస్కర్ బెదరరు, కావున విమర్శ మాని, నియోజకవర్గ అభివృద్ధి అడ్డుకునే కుట్రలు మానాలని తెలుగుదేశం చింతూరు మండల అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి ఒక ప్రకటనలో హితవు పలికారు.

'యువ ఉత్సవ్ ' యువత ప్రతిభా ప్రకాశానికి చక్కని వేదిక

- జేసీ రాహుల్ మీనా - ఉత్సాహంగా..ఉల్లాసంగా యువ ఉత్సవ్

తాళ్ళరేవు,మేజర్న్యూస్ : యువ ఉత్సవ్ లాంటి కార్యక్రమాలు నేటి యువతరానికి స్ఫూర్తిదాయకంగా ఉండడంతోపాటు వారిలోని ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు, దేశభక్తిని పెంపొందించేందుకు ఉపయోగపడతాయని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ, కాకినాడ జిల్లా నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం శుక్రవారం పైడా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, పటవలలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేసీ రాహుల్ మీనా హాజరై విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతరం సానుకూల దృక్పథంతో ఇటువంటి పోటీలలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ యువ ఉత్సవ్ కార్యక్రమం ద్వారా వచ్చిన అవకాశాన్ని యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. రాష్ట్ర రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు మరింత పట్టుదలతో కృషి చేసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటాలని జేసీ ఈ సందర్భంగా సూచించారు. పైడా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాష్ మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత తాము అనుకున్న లక్ష్యాలను సాధించాల న్నారు. యువ ఉత్సవంలో భాగంగా మెడికల్, డీఆర్డీఏ, అగ్నిమాపక ఇతర శాఖల స్టాళ్లను జేసీ రాహుల్ మీనా అధికారులతో కలిసి పరిశీలించారు. నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి దూలం కిషోర్ మాట్లాడుతూ యువ ఉత్సవ్ లో భాగంగా ఇండియా ఏ2047 నాటికీ దేశం ప్రపంచానికి దిక్సూచి లా ఉండాలన్నారు. అందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత దోహదపడతాయన్నారు. ప్రజలలో మన దేశం విభిన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వం గురించి ప్రశంసలను సృష్టించడం వంటివి చేయవచ్చని ఆయన తెలిపారు. భారతదేశం ఇటీవల సంవత్సరాలలో వివిధ రంగాలలో సాధించిన ముఖ్యమైన పురోగతిని ప్రదర్శించడానికి యువ ఉత్సవాలు లాంటి కార్యక్రమాలు చక్కని వేదికలా ఉపయోగ పడతాయన్నారు. అలాగే యూత్ క్లబ్ సభ్యుల కోసం ఫోరమ్ వంటి ప్రతిభను చేర్చడానికి ఈ కార్యక్రమంలో భాగంగా చేయబడటం పట్ల ఆయన హర్షం వ్యక్తంచేశారు. కాకినాడ జిల్లా యువతీ యువకులు అత్యద్భుత ప్రతిభను ప్రదర్శించి జాతీయస్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాలేజీ సెక్రటరీ నిత్య, కాలేజీ ఇంక్యుబేషన్ డైరెక్టర్ వంశీ, జిల్లా నలుమూలల నుంచి యువత, యువతీ యువకులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగిలో జాబ్ మేళా

రాజవొమ్మంగి,మేజర్న్యూస్ : రాజవొమ్మంగి ఉపాధి హామీ కార్యాలయం వద్ద శనివారం ఉదయంజాబ్ మేళ నిర్వహించనున్నట్లు ఏపీఓ సురేష్ కుమార్ తెలిపారు. ఉపాధి హామీ కార్యాలయంలో రిటైల్ శిక్షణ కొరకు ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందన్నారు. నాలుగు నెలల శిక్షణఅనంతరం ఉద్యోగం కల్పించడం జరుగుతుందని శిక్షణ కాలంలో ఉచితంగా వసతి భోజన సదుపాయం ఏర్పాటు చేయనున్నట్లుసురేష్ కుమార్ తెలిపారు.10 వతరగతి పాసై, డిగ్రీ వరకు చదివిన యువతి యువకులు క్వాలిఫికేషన్ సర్టిఫికెట్లతో పాటుఆధార్ ,జాబ్ కార్డ్స్, కుల ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలన్నారు. ఉపాధి హామీలో 100 రోజులు పని దినాలు పూర్తి చేసుకున్న కుటుంబ సభ్యులకు ప్రత్యేకత ఉంటుందన్నారు. ఎస్ టి, ఎస్సీ, బీసీ, ఓసి అభ్యర్థులు జాబ్ మేళకు హాజరు కావచ్చని ఏపీఓ సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడ్ ఏపీ ట్రైనర్ కే రత్నకుమార్ ఉన్నారు.

శ్రీ సత్యదేవుని దర్శించుకున్న కాకినాడ జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్

అన్నవరం,మేజర్న్యూస్ : కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామివారి దేవస్థానంకి దర్శనార్థం కాకినాడ జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ విచ్చేశారు. ముందుగా ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం పిఆర్ఓ కొండలరావు శ్రీ స్వామివారి ప్రసాదం, చిత్రపటం అందజేశారు. ఎస్పి విక్రాంత్ పాటిల్ కూడా స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీహరిబాబు ఉన్నారు.

పెరవలి మండలంలో 60 శాతం పూర్తయిన జల్ జీవన్ మిషన్ పనులు

– ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఎస్ సాయికుమార్

పెరవలి, మేజర్న్యూస్ : పెరవలి మండలంలో జల్ జీవన్ మిషన్ పథకం కింద 2023-24 సంవత్సరానికి గాను 18 పనులు జరుగుతున్నాయని వివిధ దశల్లో ఉన్న ఈ పనులు సుమారు 60 శాతం పైగా పూర్తయ్యాయని పెరవలి మండల ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఎస్. సాయికుమార్ మేజర్ న్యూస్ కు తెలియజేశారు. డిసెంబర్ 13వ తేదీ శుక్రవారం పెరవలిలో ఆయన కార్యాలయంలో మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ పెరవలి మండలంలో వివిధ దశలలో ఉన్న జల్ జీవన్ మిషన్ పనులను వివరించారు. ముక్కామల గ్రామంలో రూ 85 లక్షల రూపాయలతో 60 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన రక్షిత మంచినీటి పథకం వాటర్ ట్యాంకు 2500 మీటర్లు పొడవైన పైప్ లైన్ విస్తరణ పనులు, ఉమ్మడి వారి పాలెం గ్రామంలో రూ 6 లక్షలతో 800 మీటర్ల పైప్ లైన్ విస్తరణ పనులు, ఖండవల్లి గ్రామంలో రూ 5.02 కోట్లతో 90 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకు, 5800 మీటర్ల పైప్ లైన్ విస్తరణ పనులు జరుగుతున్నాయి అన్నారు.

లంకమాలపల్లిలో రూ 7 లక్షల తో 450 మీటర్ల పైపులైను విస్తరణ పనులు, గవర్లపాలెంలో రూ 5 లక్షలతో 400 మీటర్ల పైప్ లైన్ పనులు, మల్లేశ్వరంలో రూ 80 లక్షలతో 40 వేల లీటర్ల వాటర్ ట్యాంకు పనులు 2400 మీటర్ల పైప్ లైన్ విస్తరణ పనులు, అన్నవరప్పాడు గ్రామంలో రూ 90 లక్షలతో 40 వేల లీటర్ల మంచినీటి ట్యాంకు 3200 మీటర్ల పైప్ లైన్ విస్తరణ పనులు, పిట్టల వేమవరం లో రూ 70 లక్షలతో 40 వేల లీటర్ల రక్షిత మంచినీటి పథకం వాటర్ ట్యాంకు 1800 మీటర్ల పైప్ లైన్ విస్తరణ పనులు జరుగుతున్నట్లు ఆయన తెలియజేశారు. నడిపల్లి గ్రామంలో రూ 65 లక్షలతో 40 వేల రక్షిత మంచినీటి పథకంలో భాగంగా వాటర్ ట్యాంకు, కానూరులో రూ 2.6 కోట్లతో 5 కిలోమీటర్ల పైప్ లైన్ విస్తరణ పనులు, ఉసులుమర్రు గ్రామంలో 35 లక్షలతో 1800 మీటర్ల పైప్ లైన్ విస్తరణ పనులు, ఉసులుమర్రుపాడులో రూ 35.60 లక్షలతో 1800 మీటర్ల పైపులైన్ విస్తరణ పనులు జరుగుతున్నట్లు ఆయన వివరించారు. 80 లక్షలతో 60 వేల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ పనులు 1200 మీటర్ల పైప్ లైన్ విస్తరణ పనులు జరుగుతున్నాయన్నారు.

కాకరపర్రులో రూ 2.30 కోట్లతో 40 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ నిర్మాణం మరో 3800 మీటర్ల పైప్ లైన్ విస్తరణ పనులు, అజ్జరం గ్రామంలో రూ 80 లక్షలతో 40 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ పనులు 2800 మీటర్ల పైప్ లైన్ విస్తరణ పనులు, పెరవలిలో రూ 90 లక్షలతో 40 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన రక్షిత మంచినీటి పథకం ట్యాంకు 3500 మీటర్ల పైప్ లైన్ విస్తరణ పనులు, కాపవరంలో రూ 75 లక్షలతో 40 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకు 2300 మీటర్ల పైప్ లైన్ విస్తరణ పనులు, కొత్తపల్లి అగ్రహారంలో రూమ్ 35 లక్షలతో 2400 మీటర్ల పైప్ లైన్ విస్తరణ పనులు జరుగుతున్నాయని ఆయన వివరించారు. ఈ పనులకు సంబంధించి 62 కిలోమీటర్ల పైప్ లైన్ విస్తరణ పనులు చేయవలసి ఉండగా ఇప్పటివరకు 40 కిలోమీటర్ల పైపులైన్ విస్తరణ జరిగాయి అన్నారు.

11 రక్షిత మంచినీటి పథకం వాటర్ ట్యాంకులు నిర్మాణం జరగవలసి ఉండగా నాలుగు పూర్తయ్యాయని మరో మూడు ట్యాంకులు 80 శాతం ఇంకో మూడు ట్యాంకులు 60 శాతం మేర పూర్తయ్యాయని ఆయన వివరించారు.

నడిపల్లి గ్రామంలో నిర్మించవలసిన రక్షిత మంచినీరు పథకం పనులు ఇంకా ప్రారంభం కాలేదని ఆ పని కూడా త్వరలో ప్రారంభిస్తామన్నారు. పనులన్నీ అంటిని వేగంగా జరిగేటట్లు చూస్తున్నామని త్వరలో ఈ పనులన్నీ పూర్తి చేసి ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా ఇంటింటికి మంచినీటిని అందించాలని లక్ష్యంతో పని చేస్తున్నామని ఏఈ ఎస్ సాయికుమార్ అన్నారు.

ప్రగతి ప్రిన్సిపాల్‌కి పేరెంట్స్ వియోగం

కాకినాడ, మేజర్న్యూస్ : కాకినాడ వెంకట్ నగర్ ప్రగతి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్.వి.వి.ఎస్.లక్ష్మి పేరెంట్స్ ఆధ్యాత్మికా చింతనా పరులు పుత్సావీర రాఘవరావు (84) పుత్సా అన్నపూర్ణ(76) స్వగృహంలో కన్నుమూశారు. మంగళవారం(11) మధ్యాహ్నం మనవరాలు నిశ్చితార్థకార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని బంధుమిత్రులతో గడిపిన ఈ దంపతులు కేవలం కొద్ది గంటల్లో ఐదు నిమిషాలు వ్యవధిలో భార్యాభర్తలిద్దరూ శివైక్యం చెందడం బంధు వర్గములో విషాదం నింపింది. స్థానిక ఎస్ఆర్ఎంటి కంపెనీలో పనిచేసే వీరరాఘవరావు అందరూ అభిమానించే వ్యక్తిగా మరియు బంధువులలో, స్నేహితులలోనూ, అందరితోనూ ప్రేమగా మర్యాదగా ఉండే వ్యక్తి మరణించడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయన శ్రీమతి అన్నపూర్ణ కూడా పేరుకు తగ్గట్టుగా బంధువర్గములో ఎంతో మంచి పేరును సంపాదించుకోవడమే కాక అందరి పట్ల ఆదరాభిమానాలు వ్యక్తం చేసేవారు. ఈ దంపతులకు ముగ్గురు అమ్మాయిలు ఒక అబ్బాయి ఉన్నారు. ఎంతో పవిత్రమైన ఏకాదశినాడు అందునా గీతాజయంతి పర్వదినం మీరు మృతి చెందడం పట్ల అందరూ భగవంతుని సన్నిధానానికి నేరుగా వెళ్లారన్న భావనను వ్యక్తం చేస్తున్నారు. వీరి మృతి పట్ల ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ పూర్ణచంద్రరావుతో పాటు డైరెక్టర్ హిమబిందు,ఉపాధ్యాయ బృందం ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆదర్శాలకు నిలువెత్తు నిదర్శనమైన దంపతులు మరియు పిల్లలను ఎంతో క్రమశిక్షణతో పెంచడమేకాక పెద్దల యడల గౌర వాభిమనాలను ఎల్లప్పుడు చాటుకునేవారని ప్రగతి ఉపాధ్యా యురాలు వల్లి ఢ్రగాడసానుభూతిని వ్యక్తం చేసారు. దంపతులు ఇరువురు ఒకేరోజు ఒకే సమయంలో మరణించడం పట్ల సీనియర్ జర్నలిస్టు డాక్టర్ పరశురామ్ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన ఏలేశ్వరంలో ఆదివారం నిర్వహించే ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏలేశ్వరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ అనసూరి నాగేశ్వరావు పిలుపునిచ్చారు. సాయి శంకర్ నేత్రాలయ సౌజన్యంతో కాకినాడకు చెందిన కిరణ్ కంటి ఆసుపత్రి ప్రఖ్యాత వైద్యులు ఈ శిబిరంలో వైద్య సేవలు అందిస్తారన్నారు. ఈ శిబిరంలో విద్యార్థుల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలను నిర్వహించి మందులు కళ్ళజోళ్ళు ఉచితంగా అందించడంతోపాటు ఆపరేషన్లు కూడా చేయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ఏలేశ్వరం పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

జీడిపిక్కల కార్మికులు ఉరితాళ్ళతో వినూత్న నిరసన

ఏలేశ్వరం,మేజర్న్యూస్ : మూసివేసిన జీడి పిక్కల ఫ్యాక్టరీని తెరి పించి మాకు ఉపాధి కల్పించాలని కోరుతూ శుక్రవారం చిన్నింపేట జీడిపిక్కలు ఫ్యాక్టరీ కార్మికులు ఉరి తాళ్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ ఫ్యాక్టరీ మూసివేసి 28 రోజులు గడు స్తున్న యాజమాన్యంగాని, ప్రభుత్వం గానీ కనీసం స్పందించ లేదన్నారు. ఫ్యాక్టరీ మూసివేయడంతో 24 గ్రామాలకు చెందిన 409 మంది కార్మికుల కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఫ్యాక్టరీని తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వం ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకుని నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ వీరబాబు, గోవింద్, కృష్ణారావు, ధర్మాజీ, ఓ దుర్గాప్రసాద్ గోపి, లోవరాజు, శివ, జయలక్ష్మి, అన్నపూర్ణ, దుర్గ, చంటి, శివలక్ష్మి తదితరులు ఉన్నారు.

భక్తులకు 16న శ్రీరామధనుర్బాణాల దర్శనం

కాకినాడ, మేజర్న్యూస్ : శ్రీ బ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘం మరియు శ్రీ సాయిబాబా ధ్యానమండలి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన పాత గైగోలపాడులో ఉన్న సాయిబాబా మందిర్ ప్రాంగణంలో అయోధ్య రాములు వారికి సమర్పించనున్న ధనుర్ బాణాలను భక్తుల దర్శనార్థం చల్లా శ్రీనివాస శాస్త్రి తీసుకొస్తున్నారని సమాఖ్య అధ్యక్షులు పసుమర్తి సత్యనారాయణమూర్తి, మందిర కమిటీ అధ్యక్షులు మేకా లక్ష్మణమూర్తి సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. 16వ తేదీ ఉదయం 9 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు భక్తుల సౌకర్యార్థం శ్రీరామ చంద్ర ధనుర్బాణాల దర్శనానికి అనుమ అనుమతించడం జరుగుతుందని తెలిపారు. అయోధ్య నగరానికి చెందిన చల్లా శ్రీనివాస శాస్త్రి ఆధ్వర్యంలో దేశంలో ఉన్న పుణ్యక్షేత్రాలతో పాటు విశేష దేవాలయాలను దర్శించుకుంటూ అక్కడ వీటికి పూజాది కార్యక్రమాలను నిర్వహించి మన నగరానికి తీసుకొస్తున్నారని, గతంలో కాకినాడకు వచ్చినప్పుడు సమయా భావం వల్ల భక్తుల సందర్శనార్థం ఎక్కువ సమయాన్ని కేటాయించి లేకపోవడం వల్ల సమాఖ్య అధ్యక్షులు సత్యనారాయణమూర్తి చేసిన విజ్ఞప్తికి స్పందిస్తూ తిరిగి కాకినాడకు తీసుకురావడం జరిగింద న్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ వచ్చి తీర్థ ప్రసాదాల స్వీకరించాలని ఆ సీతారాముల వారి ఆశీస్సులు పొందాలని వారి విజ్ఞప్తి చేశారు. స్వర్ణ రజిత ధనుర్బాణాలను భక్తులదర్శనార్థం సుమారు 13 గంటలపాటు ఉంటుందని వారు తెలిపారు. ఇతర వివరాలకు 9059230598 మరియు 9666622227లో సంప్రదించవచ్చన్నారు.

మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

'యువ ఉత్సవ్ '
యువత ప్రతిభా ప్రకాశానికి చక్కని వేదిక

– జేసీ రాహుల్ మీనా
– ఉత్సాహంగా..ఉల్లాసంగా యువ ఉత్సవ్..

తాళ్ళరేవు, మేజర్ న్యూస్ : యువ ఉత్సవ్ లాంటి కార్యక్రమాలు నేటి యువతరానికి స్ఫూర్తిదాయకంగా ఉండడంతోపాటు వారిలోని ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు, దేశభక్తిని పెంపొందిం చేందుకు ఉపయోగపడతాయని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ, కాకినాడ జిల్లా నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం శు క్రవారం పైడా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, పటవలలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేసీ రాహుల్ మీనా హాజరై విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతరం సానుకూల దృక్పథంతో ఇటువంటి పోటీలలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. ఈ యువ ఉత్సవ్ కార్యక్రమం ద్వారా వచ్చిన అవకాశాన్ని యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. రాష్ట్ర రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు మరింత పట్టుదలతో కృషి చేసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటాలని జేసీ ఈ సందర్భంగా సూచించారు. పైడా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ప్రకాష్ మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. యువ ఉత్సవంలో భాగంగా మెడికల్, డీఆర్డీఏ, అగ్నిమాపక ఇతర శాఖల స్టాళ్లను జేసీ రాహుల్ మీనా అధికారులతో కలిసి పరిశీలించారు.

నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి దూలం కిషోర్ మాట్లాడుతూ యువ ఉత్సవ్ లో భాగంగా ఇండియా ఏ2047 నాటికి దేశం ప్రపంచానికి దిక్సూచి లా ఉండాలన్నారు. అందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత దోహదపడతాయన్నారు. ప్రజలలో మన దేశం విభిన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వం గురించి ప్రశంసలను సృష్టించడం వంటివి చేయవచ్చని ఆయన తెలిపారు. భారతదేశం ఇటీవల సంవత్సరాలలో వివిధ రంగాలలో సాధించిన ముఖ్యమైన పురోగతిని ప్రదర్శించడానికి యువ ఉత్సవాలు లాంటి కార్యక్రమాలు చక్కని వేదికలా ఉపయోగ పడతాయన్నారు. అలాగే యూత్ క్లబ్ సభ్యుల కోసం ఫోరమ్ వంటి ప్రతిభను చేర్చడానికి ఈ కార్యక్రమంలో భాగంగా చేయబడటం పట్ల ఆయన హర్షం వ్యక్తంచేశారు.

కాకినాడ జిల్లా యువతీ యువకులు అత్యద్భుత ప్రతిభను ప్రదర్శించి జాతీయస్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాలేజీ సెక్రటరీ శ్రీమతి నిత్య, కాలేజీ ఇంక్యుబేషన్ డైరెక్టర్ వంశీ, జిల్లా నలుమూలల నుంచి యువత, యువతీ యువకులు పాల్గొన్నారు.

సంక్షేమ, అభివృద్ధి లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం అవ్వాలి

– జిల్లా అధికారులు మరింత సమర్థవంతంగా అమలకు కృషి చేయాలి
– స్వర్ణాంధ్ర ఏ 2047 దిశగా అడుగులు వేద్దాం –జెసి చిన్న రాముడు

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలను సమర్థవంతంగా చేపట్టడం కోసం సంతోషమైన, ఆరోగ్యవంతమైన రాష్ట్రమే లక్ష్యంగా మనమందరం పునరంకితం అవుదామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో జరిగిన "స్వర్ణ ఆంధ్ర విజన్ 2047 "ప్రత్యక్ష ప్రసారం ను జిల్లా అధికారులతో కలిసి వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, స్వర్ణ ఆంధ్ర ఏ 2047 విజన్ లాంఛనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర స్థాయి కార్యక్రమం విజయవాడలో నిర్వహించడం జరిగిందన్నారు. నవ్యాంధ్ర ప్రదేశ్ అభివృద్ధి లక్ష్యం రాష్ట్ర స్థాయిలో దిశా నిర్దేశనం చెయ్యడం జరిగిందని పేర్కొన్నారు. అందులో భాగంగా పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం & మానవ వనరుల అభివృద్ధి, ఇంటింటికీ నీటి భద్రత , రైతు – వ్యవసాయ సాంకేతికత , ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్) , శక్తి మరియు ఇంధనాల వ్యయ నియంత్రణ అన్ని రంగాలలో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర సాధన అన్ని దశలలో సమగ్ర సాంకేతికత అభివృద్ధిలో మనందరం పునరంకితం అవుదామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో లు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, కేఆర్ఆర్సి ఎస్డిసీ డి. ఎస్. భాస్కర్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, అంగన్వాడి సూపర్వైజర్లు , స్వచ్ఛంధ సంస్థలు ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఏలేరు నీటిని విడుదల చేసి పిఠాపురం రైతులను ఆదుకోండి

– పిఠాపురం నియోజవర్గ వైయస్సార్ సిపి ఇంచార్జ్ వంగా గీత విశ్వనాథ్

పిఠాపురం, మేజర్ న్యూస్ : ఏలేరు నీటిని విడుదల చేసి ఏలేరు చివరి ఆయకట్టు పిఠాపురం రైతులను ఆదుకోవాలని పిఠాపురం నియోజవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వంగా గీతా విశ్వనాథ్ కాకినాడ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ మేరకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. పిఠాపురం నియోజకవర్గ ఏలేరు ప్రాజెక్ట్ ద్వారా పంటను పండించే రైతులు ఇచ్చిన సమాచారం ప్రకారం ఏలేరు ప్రాజెక్ట్ ప్రధాన కాలువలో అనగా... జగ్గంపేట మండలం తిరుమాలి గ్రామం వద్ద కాలువ గర్భంలో అడ్డంగా రోడ్డు నిర్మాణం జరుగుతుందని, దానివలన ఏలేరు ఆయికట్టుకి నీరు అందక దిగువ ఏరియా ఆయకట్టు రైతులు అందరికీ వ్యవసాయమునకు పంట నష్టం కలుగుతుందని తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. ఏలేరు కాలువ గర్భంలో ఈ విధంగా కట్టడ నిర్మాణాలు ఎక్కడబడితే అక్కడ జరిగితే దిగువ ఏరియా గ్రామాల రైతులందరూ తీవ్ర నష్టానికి గురి అవుతారని, సుమారు రెండు నెలల నుండి జగ్గంపేట మండలం కృష్ణవరం గ్రామం వద్ద ఏలేరు ప్రధాన కాలువలో ఇసుక ట్రెజింగ్ చేయుచున్నారని, దీనివల్ల ఏలేరు కాలువ నీరు సహజ ప్రవాహము కోల్పోయి ఆయకట్టు రైతులందరూ తీవ్రంగా నష్టపోతారని తెలియజేశారు. కిర్లంపూడి మండలం గోనేడ %డ% పాలెం గ్రామం వద్ద మిషన్ల తో నిర్మిస్తున్న వాలంక వల్ల దిగువ ఏరియా రైతులందరికీ నీటి ఎద్దటి ఏర్పడి రైతాంగానికి పంట నష్టం ఏర్పడుతుందని ఏలేరు ఆయికట్టు నీటి విడుదల పంపిణీ కోసం వ్రాయబడిన కంచి రామన్న పంతులు డైరీ ప్రకారం ఆయకట్టు చివరి ఏరియా అయిన పిఠాపురం నియోజకవర్గంలోని గ్రామాలకు వ్యవసాయమునకు సక్రమంగా నీరు అందించే విధంగా చూడాలని రైతు సోదరులు కోరుచున్నారన్నారు. ఏలేరు ఆయకట్టు రైతాంగానికి రెండో పంట మొదలు పెట్టడం కోసం డిసెంబర్ 5వ తేదీన నీరు విడుదల చేయవలసి ఉండగా... ఈరోజు అనగా 13 డిసెంబర్ 2024 తేదీ వరకు కూడా నీరు విడుదల చేసి ఉండలేదని, రెండో పంట ఏర్పాటులో ఆలస్యం జరుగుతున్నందున తక్షణం నీరు విడుదల చేయాలని ఏలేరు ఆయకట్టు రైతులు కోరుచున్నారని పేర్కొన్నారు. పై సమస్యలపై కావున జిల్లా కలెక్టర్ వారు సంబంధిత నీటి పారుదల అధికారులకు తక్షణ ఆదేశాలు ఇచ్చి దిగువ ఏరియా రైతాంగాన్ని ఆదుకోవలసినదిగా రైతులు తరపున కోరుచున్నామన్నారు.

రాజకీయ నాయకులు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయవద్దు

– గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్
– విశాఖపట్నంలో జరిగిన సంఘటనకు నిరసన

చింతూరు,మేజర్న్యూస్ : తమ మనోభావాలు దెబ్బతీస్తూ తమనను కించెపరిస్తే సహించేదిలేదని, అవసరం ఐతే అన్ని జిల్లాల ఉద్యోగులతో చర్చించి మా ఆత్మగౌరవం కాపాడుకోవడం కోసం జిల్లా వ్యాప్తంగా కార్యాచరణ చేస్తామని అల్లూరి సీతారామరాజు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డు బలరాం పేర్కొన్నారు. జోడే నాగేశ్వరరావు కార్యదర్శి, పోడియం గౌతమ్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు తులసిపాక సచివాలయంలో నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. విశాఖపట్నం నగర కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ వార్డు సచివాలయ ఉద్యోగులను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకొని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు గత ఐదు సంవత్సరాల నుండి ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తున్నామన్నారు. తమ సచివాలయ ఉద్యోగులను ఉన్నత స్థాయిలో ప్రభుత్వం మరింత పటిష్టంగా ఉపయోగించుకోవాలని తాము ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. విద్యావంతులైన మా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను కించపరుస్తూ కనీసం మేము ఏం చేస్తున్నామనే అవగాహన లేనివారు గొప్ప రాజకీయ నాయకులు ఎలా అవుతారని, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను కించపరిచేలా మాట్లాడుతున్న ఘటనలు తరచుగా జరగడం అత్యంత బాధాకరమన్నారు. తూచా తప్పకుండా ఇచ్చిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేస్తున్నామని, ఉద్యోగుల మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడే విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో చింతూరు మండలం అసోసియేషన్ నాయకులు పండ రఘు బాబు, పి.చిన్న, మానే వినోద్ కుమార్, ముర్రం బాబురావు, లేక అనిల్ కుమార్, కొట్టే సురేష్ సారపు చంటిబాబు, అనిల్ కుమార్, సునీత గీత, మడకం హిమ బిందు, మడకం లక్ష్మణ్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా విక్టరీ వెంకటేష్ జన్మదిన వేడుకలు

పిఠాపురం, మేజర్ న్యూస్ : పిఠాపురంలో ప్రముఖ సినీ హీరో విక్టరీ వెంకటేష్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. విక్టరీ వెంకటేష్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి అభిమానులు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు మాట్లాడుతూ విక్టరీ వెంకటేష్ నటించిన మూవీ "సంక్రాంతి వస్తున్నాం" వచ్చే నెల సంక్రాంతి విడుదలవుతుందని తెలిపారు. విక్టరీ వెంకటేష్ హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు అభిమానులు వడ్డి నాని, నాగబాబు, రామకృష్ణ, సాయి, వెంకటేశ్వర థియేటర్ అనుశ్రీ సత్యనారాయణ, థియేటర్ యాజమాన్యం పాల్గొన్నారు.

ఘనంగా విక్టరీ వెంకటేష్ జన్మదిన వేడుకలు

కాకినాడ, మేజర్ న్యూస్ : సినీ హీరో విక్టరీ వెంకటేష్ జన్మదిన వేడుకలు కాకినాడలోని శ్రీ తిరుమల థియేటర్లో శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. విక్టరీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి సంక్రాంతికి వస్తున్నాం అనే చిత్రం వెంకటేష్ హీరోగా విడుదలవుతుందని దీనిని ఆదరించాలని కోరారు. ఇప్పటికే ఈ చిత్రం పాటలు ఎంతో బాగున్నాయని వారు చెప్పారు. అనంతరం విక్టరీ వెంకటేష్ సంక్రాంతి వస్తున్నాం క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సురేష్ సంస్థ ప్రతినిధులు నారాయణ, శంకర్, అభిమానులు బాలు, నరసింహం, రాము, సత్తిబాబు, మేస్త్రి, రాజు, శివ, చిన్ను, కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లా దొంగల అరెస్టు

– 25 లక్షల రూపాయల బంగారు వెండి ఆభరణాలు స్వాధీనం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : అంతర్ జిల్లా దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.25 లక్షలు విలువ చేసే 31 గ్రాముల బంగారము, 3 కేజిల 200 గ్రాములు వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అంబేద్కర్ జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు శుక్రవారం కొత్తపేట డిఎస్పి వై.గోవిందరావు ఆధ్వర్యంలో రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్, ఆత్రేయపురం ఎస్ఐ రాము పోలీసు సిబ్బందితో కాపు కాసి ఆత్రేయపురం లాకుల వద్ద అమలాపురం మండలం చింతాడగరువుకు చెందిన మండేల నాగ భాస్కరరావు, ఐ.పోలవరం మండలం మురమళ్ళ గ్రామానికి చెందిన బొడ్డు కిషోర్, పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం గ్రామానికి చెందిన ముత్యాలపల్లి పెద్దిరాజు అనే ముగ్గురు నిందితులను లొల్ల లాకుల సమీపంలో పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ప్రథమ ముద్దాయి మండేలా నాగ భాస్కర్‌రావును చిన్నతనం

నుంచి దొంగతనాలకు అలవాటు పడి మోటార్ సైకిల్ దొంగతనం కేసులో అమలాపురం టౌన్ పోలీసులు గతంలో అరెస్ట్ చేశారు. అనంతరం అమలాపురం అంబాజీపేట కొత్తపేట రాజోలు రావులపాలెం తణుకు తాడేపల్లిగూడెం నిడదవోలు కృష్ణాజిల్లా విశాఖ విజయనగరం తెలంగాణ రాష్ట్రాల్లో సుమారు 40కి పైగా గృహ చోరీ కేసుల్లో నిందితుడుగా వున్నాడు. అలాగే రెండో ముద్దాయి ముత్యాలపల్లి పెద్దిరాజు 2023 సంవత్సరంలో దొంగ నోట్లు చెలామణీ చేస్తూ నరసాపురం పోలీస్ స్టేషన్‌లో అరెస్టై 23 రోజులు జైల్లో నుండి బయటకు వచ్చాడు. మూడో ముద్దాయి బొడ్డు కిషోర్ ముమ్మిడివరం మండలం అనతవరం గ్రామంలో యువత కిడ్నాప్ కేసులో జైలుకు వెళ్లాడు. జైల్లో పరిచయాలు పెంచుకొని ముగ్గురు నిందితులు పలు దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు విచారణలో తేలింది.

కోనసీమ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌లో 11 కేసుల వరకు వీరిపై నమోదైన ఉన్నట్లు ఎస్పి బి.కృష్ణారావు విలేకరులకు తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకోవడంలో కృషిచేసిన సిసిఎస్ క్రైమ్ పార్టీ ఇంచార్జ్ సిఐ ప్రశాంత్ కుమార్, కొత్తపేట డిఎస్పి వై.గోవిందరావు, రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్, ఆత్రేయపురం ఎస్ఐ ఎస్.రాములను ఎస్పీ అభినందించారు. ముద్దాయిల వద్ద చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు.

పేరవరం షష్టి వేడుకలో కొట్లాట కేసులో రిమాండ్

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పేరవరం గ్రామంలో ఈ నెల 7న షష్టి వేడుకల్లో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్న సంఘటనలో నిందితులకు కొత్తపేట కోర్టు జడ్జ్ రిమాండ్ విధించినట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు. గ్రామంలో జరిగిన షష్టి వేడుకల్లో రెండు సామాజికవర్గాలకు చెందినవారు ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న సంఘటనపై ఈనెల 7న ఇరువర్గాలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. సదరు కేసుల్లో ముద్దాయిలను శుక్రవారం కొత్తపేట కోర్టులో హాజరు పరచగా నిందితులకు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

జి.టి.జి.హెచ్, రాజమహేంద్రవరం అర్థో విభాగానికి టెండర్లు ఆహ్వానం

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : సూపరింటెండెంట్ ప్రభుత్వ బోధన సామాన్య ఆసుపత్రి, రాజమహేంద్రవరం వారు ఈ క్రింది పేర్కొన్న టెండర్లు ఆహ్వానించడమైనది. జి.టి.జి.హెచ్, రాజమహేంద్రవరం అర్థో విభాగానికి కావలిసిన అర్థ ఇంప్లాంట్స్ ను సప్లయ్ చేయుటకు అర్హత గల సంస్థలు నుండి టెండర్లు ఆహ్వానించడమైనదని టీచింగ్ జనరల్ హాస్పిటల్ అదనపు డి.ఎం.ఇ /సూపరింటెండెంట్ డా. ఎం.లక్ష్మి సూర్యప్రభ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిగిలిన వివరములకు రాజమహేంద్రవరం ప్రభుత్వ బోధన సామాన్య ఆసుపత్రి నందు డిసెంబర్ 16 వ తేదీ నుంచి డిసెంబర్ 31 వ తేది వరకు వరకు అన్ని పని దినములలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 05:00 గంటల లోపు సంప్రదించవచ్చునని వారు ఆ ప్రకటనలో తెలియజేశారు.

తీపర్రు రెవెన్యూ సదస్సులో ఐదు దరఖాస్తులు

పెరవలి, మేజర్ న్యూస్ : తిపర్రు గ్రామంలో డిసెంబర్ 13వ తేదీ శుక్రవారం జరిగిన రెవిన్యూ సదస్సులో అర్జీదారుల నుండి పెరవలి తహసిల్దార్ అచ్యుత కుమారి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సజ్జాపురం సబ్ రిజిస్టర్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ పెచ్చేట్టి రాంబాబు, మండల సర్వేయర్ శేషు కుమార పావని, విఆర్ఓ రవికుమార్, గ్రామ ప్రముఖులు కంటిపూడి సూర్యనారాయణ, సింహాద్రి సత్యనారాయణ, ప్రత్తిపాటి ప్రసాద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ఐదు దరఖాస్తులు వచ్చాయి.

రెవెన్యూ సదస్సులు సక్రమంగా నిర్వహించాలి

– సబ్ కలెక్టర్ కల్ప శ్రీ

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్: మండలంలో జరు గనున్న రెవిన్యూ సదస్సులు సక్రమంగా నిర్వహించాలని సబ్ కలెక్టర్ కల్ప శ్రీ అన్నారు. శుక్రవారం రాత్రి ఆమె తాహసిల్దార్ కార్యాలయం విజిట్ చేశారు. గ్రామ రెవెన్యూ సదస్సులో ప్రజల నుండి వచ్చే భూ సమస్యలు అర్జీలు స్వీకరించి త్వరితగతినపరిష్కరించాలన్నారు. మండలంలో రెవెన్యూ సదస్సులు ఎలా జరిగినవని తాసిల్దార్ అల్లు సత్యనారాయణను అడిగితెలుసుకున్నారు.రంపచోడవరం మండలం కొయ్యలగూడెం, అడతీగల మండలం డిభీమవరం రెవెన్యూ సదస్సులలో సబ్‌కలెక్టర్ పాల్గొని ప్రజలుసమస్యలు తెలుసుకున్నారు. సబ్ కలెక్టర్ వెంట తహసిల్దార్ అల్లు సత్యనారాయణ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం

పోలవరం,మేజర్ న్యూస్ : సీఎం పర్యటనకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు కొరకు శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు సందర్శనకు ఈ నెల 16వ తేదీన సీఎం చంద్రబాబు వస్తున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు పటిష్ఠంగా చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆ ప్రాంతాల్లో పర్యటించి భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం సీఎం పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేసేం దుకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాల న్నారు. డ్యాం లీకెజ్,కాపర్ డ్యాములను పరిశీలించి,అనంతరం ఫొటో ఎగ్జిబిషన్, బారికేడింగ్, తాగునీరు, టెంట్లు ఏర్పాటు చేయాల ని,హెలీఫ్యాడ్ ప్రాంతంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కారటం సాయి ,కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్,జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం నాగకృష్ణ ,మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని,బుట్టాయిగూడెం మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు, వైస్ ప్రెసిడెంట్ తెలగంశెట్టి రాము,జనసేన నాయకులు,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు

ఇరగవరం మేజర్ న్యూస్ : నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు ఈనెల 14 తేదీన జరగనున్నట్లు తాహిసీల్దార్ చెప్పారు. రేలంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు, ఇరగవరం ఉన్నత పాఠశాల నందు, పేకేరు మండల పరిషత్ ప్రాథమికొన్నాత పాఠశాల నందు ఉదయం 8గంటల నుండి సాయంత్రం 6గంటలవరకు ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. రైతులందరు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

పేకేరు, కొత్తపాడులో రెవిన్యూ సదస్సులు

ఇరగవరం మేజర్ న్యూస్ : పేకేరు, కొత్తపాడు గ్రామాలలో గ్రామ రెవిన్యూ సదస్సు నిర్వహించినట్లు తాహిసీల్దార్ కె.సుందర్రాజు చెప్పారు. ఈసదస్సులో భూ సంబంధిత సమస్యలు పరిష్కరిస్తా మని తెలిపారు. సరిహద్దు తగాదాలు, అడంగళ్ళు, ఆన్ లైన్ డాక్యుమెంట్లు పరిష్కరిస్తామని చెప్పారు.

15న ఏలూరులో ఎస్టీ ఎంప్లాయిస్ డైరీ ఆవిష్కరణ

మేజర్ న్యూస్ : ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ ఆల్ ఇండియా 2025 డైరీలను ఈ నెల15 వ తేదీ ఆదివారం ఏలూరు గిరిజన భవన్‌లో ఆవిష్కరిస్తున్నామని సంఘం నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు తెలిపారు.ఆవిష్కరణ సభకు ముఖ్య అతిథులుగా ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి, పశ్చిమగోదావరి జిల్లా జడ్పీ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు,ఆర్టీసీ రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు హాజరవుతున్నారని వెంకటేశ్వర్లు తెలిపారు. భారత రాజ్యాంగ ద్విభాషా సంకలన పుస్తకాల ఆవిష్కరణ, ప్రజా ప్రతినిధులకు సన్మానము, పేద మహిళలకు నూతన వస్త్రాల బహూకరణ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి సంఘ ఉభయ రాష్ట్రాల ,జిల్లా, నియోజక వర్గాల నాయకులు హాజరవు తారన్నారు. సమావేశం ఉదయం 8:30 కు అల్పాహారంతో ప్రారంభమై మధ్యాహ్న భోజనం తర్వాత సాయంత్రం ఐదు గంటల వరకు సభ నిర్వహిస్తున్నామని సంఘం ప్రతినిధులు తెలిపారు.

సైబర్ నేరాల పట్ల మహిళలు అప్రమత్తతగా ఉండాలి - ఎస్సై మౌనిక

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వి.మౌనిక పేర్కొన్నారు. కాకినాడ జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్, డిఎస్పి డి.శ్రీహరిరాజుల ఆదేశాల మేరకు సిఐ టి.క్రాంతికుమార్ సూచనలతో పెద్దాపురం ఎస్సై వి.మౌనిక పెద్దాపురం పరిధిలో గల స్థానిక సిగ్మా రొయ్యల ఫ్యాక్టరీ నందు శుక్రవారం మహిళలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇన్‌స్టాగామ్ సోషల్ మీడియాలో జరిగే మోసాలపై అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ముఖ్యంగా మహిళలు, యువత వారి ఫోటోలను అప్‌లోడ్ చేయడం, గుర్తుతెలియని వ్యక్తులతో చాటింగ్ చేయడం ప్రమాదకరమని తెలిపారు. ఫోటోలు మార్ఫింగ్ చేయడం ద్వారా దుండగులు సొమ్ములు డిమాండ్ చేయడంతో పాటు, పలు రకాలుగా వేధించే అవకాశం ఉందని, కావున మహిళలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ఇటువంటివి ఏమైనా మహిళల దృష్టికి వచ్చినా వెంటనే సైబర్ క్రైమ్‌కు 1930కుగాని, స్థానిక పోలీస్‌స్టేషన్‌కు గాని, 100కు గాని ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు. అలాగే ఆన్‌లైన్‌లో పార్ట్‌టైమ్ జాబ్‌లు ఇప్పిస్తామని, ఎవరైనా అడిగినా, మోసపోవద్దని, వాట్సప్ కాల్స్, వీడియో కాల్స్ మెసేజ్‌లు పంపడం ద్వారా మోసం చేయడం జరుగుతుందని, ఇకెవైసి క్రెడిట్ కార్డు, బ్యాంక్ అకౌంట్ వివరాలు తెలుసుకుని, బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నమని సొమ్ములు గుంజుతున్నారని, అటువంటి కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మౌనిక సూచించారు. లైక్‌లు, షేర్‌లు చేస్తే డబ్బులు వస్తాయని సైబర్ నేరగాళ్ళు నమిస్తారని, కొద్దిపాటి నగదు ఖాతాలో వేయడం ద్వారా ఆశ కల్పించి, తిరిగి పెద్ద మొత్తంలో డబ్బులు దోచుకుంటున్నారని, కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె తెలిపారు.

16.17న రంపచోడవరంలో జరుగు సిపిఎం మహాసభలు జయప్రదం చేయండి

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రంపచోడవరంలో ఈ నెల 16 17న జరిగే రంపచోడవరం జిల్లా సీపీఎం మొదటి మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని దుర్గా నగరంలో గ్రామంలో సిపిఎం 6వ మండల మహాసభ పార్టీ మండల కమిటీ సభ్యులు రామరాజు,పొత్తూరి సత్యనారాయణ,కె రమణ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు హాజరైన జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్,జిల్లా కార్యదర్శిలోతా రామారావు హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో నూతన కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలల కాలంలో 634 వేల కోట్ల రూపాయల అక్రమ దందా వ్యాపారం జరిగిందని రూ9.8 కోట్లమేర విద్యుత్ బిల్లులు పెంచి ప్రజలపై మోయలేని భారం వేసిందన్నారు.27 వేల కోట్ల రూపాయల కరెంటు చార్జీలు పెంచి సామాన్యుడి నడ్డి విరిచిందని విమర్శించారు.గత వైసిపి ప్రభుత్వం రూ 2.40 పైసలకు యూనిట్ విద్యుత్ కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసి ఐదు రూపాయలకు పెంచి విద్యుత్ కొనుగోలు చేసి జగన్ ప్రభుత్వం రూ 1750 కోట్ల కమిషన్ దండుకొందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు కొండ్ల సూరిబాబు,సింగిరెడ్డి అచ్చారావ్,రామరాజు, పాండవుల సత్యనారాయణ,ఎం రమేష్.తెడ్ల అబ్బాయి, టి శ్రీను,కె జగన్నాథం.కె అప్పలరాజు. సుబ్బారావు,శ్రీను. పెయ్యల పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

పేదల బియ్యం అక్రమాలకు చెక్

మూడో చెక్ పోస్ట్ ఏర్పాటు –కలెక్టర్ షణ్మోహన్

కాకినాడ, : పేదల ఆహార భద్రత కోసం నిర్దేశించిన పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్, అక్రమ ఎగుమతులు నిరోధించే చర్యల్లో భాగంగా అదనంగా మరో చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేసామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు ఇప్పటికే కాకినాడ పోర్టు వద్ద రెండు చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటికి అదనంగా కాకినాడ సీ పోర్టు (కెఎస్పిఎల్) వద్ద మరో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ అదనంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టు 3 షిఫ్టుల్లో 24 గంటలు పనిచేస్తుందని, ప్రతి షిఫ్ట్ లోను నలుగురు సిబ్బందిని నియమించినట్లు ఆయన తెలిపారు. రెవెన్యూ, పౌరసరఫరాలు శాఖల ఆధ్వర్యంలో నియమించిన అధికారులు వివిధ ప్రాంతాల నుంచి పోర్టుకు వచ్చే బాయిల్డ్ బియ్యం, ముడి బియ్యాన్ని తనిఖీ చేసి వాహనాలకు గేట్ పాస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనుమానాస్పద బియ్యం గుర్తిస్తే ఆ నమూనాలను సేకరించి లాబ్ విశ్లేషణ నిమిత్తం జిల్లా పౌరసరఫరాల సంస్థ ల్యాబ్ కు పంపించడం జరుగుతుందన్నారు. పరీక్షలో అక్రమాలు ఏమైనా నిర్ధారణ అయితే సంబంధించిన వారిపై కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ చెక్ పోస్ట్ ను కాకినాడ ఆర్టీవో పౌరసరఫరాల సంస్థ డీఎం, జిల్లా పౌరసరఫరాల అధికారి, కాకినాడ పట్టణం, కాకినాడ గ్రామీణ తహసీల్దార్లు వారానికి ఒకసారి తనిఖీలు చేసి నివేదిక సమర్పించాలన్నారు. ఈ చెక్ పోస్ట్ లో రోజుకు మూడు స్వీఫ్ట్ లలో విధులు నిర్వర్తించే సీఎస్డిటిలు, డీటీలు, సీనియర్ అసిస్టెంట్లు ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి ఎక్కువ వాహనాలు లైన్లో నిలిచిపోకుండా చూడాలన్నారు, సీ పోర్టు వద్ద లారీల రద్దీ ఎక్కువగా ఉండకుండా పోలీసు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

హైందవ శంఖారావం రథాలను ప్రారంభించిన విహెచ్‌పి రాష్ట్ర కార్యదర్శి

ఏలూరు,మేజర్ న్యూస్: హిందూ దేవాలయాల స్వయంప్రతిపత్తి కోరుతూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 5న గన్నవరంలో నిర్వహించునున్న భారీ బహిరంగ సభలో ప్రతి ఒక్క హిందువు పాల్గొని విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి తనికెళ్ళ సత్య రవికుమార్ కోరారు. శుక్రవారం ఏలూరులోని వేణుగోపాల స్వామి గుడి వద్ద హైందవ శంఖారావం సభ గురించి ప్రజల్లో చైతన్యం కోసం జిల్లావ్యాప్తంగా ప్రచారానికి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి ఏర్పాటు చేసిన రెండు హైందవ శంఖారావం ప్రచార రథాలను తనికెళ్ళ సత్య రవికుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 25 లక్షల కుటుంబాలను నేరుగా కలవడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని, అన్ని గ్రామ పంచాయతీలకు, గ్రామాలకు విహెచ్‌పి కార్యకర్తలు ప్రత్యక్షంగా వెళ్ళి హైందవ శంఖారావం గురించి ప్రచారం చేయటం అలాగే ఆన్‌లైన్‌లో కోటి మంది మద్దతు స్వీకరించడం జరుగుతుందన్నారు. దేవాలయ వ్యవస్థ ప్రక్షాళనే ప్రధాన లక్ష్యంగా జాతీయ ఉద్యమంలో భాగంగా హిందూ సమాజం ఆకాంక్షలను వ్యక్తపరిచేందుకు దేశంలో మొదటి కార్యక్రమంగా 2025 జనవరి 5న ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో 'హైందవ శంఖారావం' ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, హైందవ శంఖారావం జిల్లా కన్వీనర్ కస్తూరి సూర్యప్రకాష్,, హైందవ శంఖారావం జిల్లా కో కన్వీనర్ మేడిశెట్టి పాములు, జిల్లా నిధి సేకరణ ప్రముఖ్ కట్నేని కృష్ణ ప్రసాద్, బిజెపి ఏలూరు నియోజకవర్గ కన్వీనర్ గాది రాంబాబు, పలువురు విహెచ్పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డెంగ్యూ జ్వరంతో విద్యార్థి మృతి

జీలుగుమిల్లి, మేజర్న్యూస్ : జీలుగుమిల్లిలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం విద్యార్థి డెంగ్యూ జ్వరంతో మృతి చెందిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జంగారెడ్డిగూడెం మండలం చల్లవారిగూడెం గ్రామానికి చెందిన విద్యార్థి దూసరి విష్ణు (12) డెంగ్యూ జ్వరం తో ఈనెల 11వ తేదీ బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చల్లవారిగూడెం గ్రామానికి చెందిన దూసరి శ్రీను కుమారుడు విష్ణు సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఉంటూ ఏడవ తరగతి చదువుతున్నాడు. అతనికి తరచూ జ్వరం వస్తూ ఉండడంతో గత నెల 25వ తేదీన స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వైద్యం చేయించుకున్న విష్ణు ని వసతి గృహం వార్డెన్ తన తండ్రి శ్రీనుతో ఇంటికి పంపించినట్లు తెలిపారు.

తండ్రితో ఇంటికి వెళ్ళిన తర్వాత నుండి జ్వరం ఎక్కువ అవ్వడం తో జంగారెడ్డిగూడెంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అక్కడనుండి రాజమండ్రిలోని మరో ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లగా డెంగ్యూ లక్షణాలు అధికమై చికిత్స పొందుతూ విద్యార్థి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. డెంగ్యూ లక్షణాలతో విద్యార్థి మృతి చెందిన విషయాన్ని వసతి గృహం సిబ్బంది గోప్యంగా ఉంచడం వసతి గృహంలో ఎటువంటి పారిశుధ్య పనులు చేపట్టకుండా నిర్లక్ష్యం వహించడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మృతి చెందిన విద్యార్థి తల్లిదండ్రులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కుటుంబ సభ్యులు కోరుతున్నారు. జరిగిన సంఘటనపై వసతి గృహం వార్డిన్ ప్రభాకర్ రెడ్డిని వివరణ కోరగా విద్యార్థికి జ్వరం రావడంతో తన తండ్రితో ఇంటికి పంపించామని ఇంటికి వెళ్లిన తర్వాత వైద్యం పొందుతూ మృతి చెందినట్లు తన దృష్టికి వచ్చినట్లు వెల్లడించారు.